క్లుప్తంగా

ఎల్‌ఓసీ అందజేత



నర్సంపేట రూరల్ : మండలంలోని గురిజాలకు చెందిన ముదురు రాజు(దాసు) అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. సర్పంచ్ గోడిశాల మమత బాధితుడిని పరామర్శించి అనంతరం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఆరోగ్య పరిస్థితి వివరించారు. వెంటనే హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి డైరెక్టర్‌తో మాట్లాడి మెరుగైనా వైద్య సేవలు అందించాలని కోరారు. ఆరోగ్య అవసరాల కావాల్సిన ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తరఫున రూ. 5లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించి, కుటుంబ సభ్యులకు అందించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

సభాస్థలి పరిశీలన

రాయపర్తి : ఈనెల 3న నిర్వహించనున్న బీఆర్‌ఎస్ ఆత్మీయ సభాస్థలిని మండలంలోని ఊకల్ శివారులో పరిశీలించినట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, బిల్లా సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గట్టికల్, పానీష్‌తండా, కొండాపురం, బాలాజీతండా, ఊకల్, జగన్నాథపల్లి, దుబ్బతండా కార్యకర్తలతో సమావేశమై సభ సక్సెస్ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

ప్రత్యేక పూజలు



నెక్కొండ : ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవీ కన్యకా పరమేశ్వరీ జయంతిని స్థానిక రామలింగేశ్వరాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయంలో కొలువుదీరిన అమ్మవారికి అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు దేసు లక్ష్మణ్, మండల బాధ్యులు దొడ్డ నగేష్, దొడ్డ విజయ్‌కుమార్, తాళ్లూరి నర్సింహస్వామి, భూపతి వీరన్న, దుబ్బ నాగరాజు, అర్చకులు బీవీఎస్. శాస్త్రీ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కుంకుమార్చన



నర్సంపేట : నర్సంపేట ద్వారకపేటలోని శ్రీవేణుగోపాలస్వామి, శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం బ్రహ్మోత్సవాలలో భాగంగా అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు, శ్రీధరాచార్యులు, ఆలయ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా ఆధ్వర్యంలో కుంకుమార్చన నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దాతలు, భక్తులు పాల్గొన్నారు.

బురదమట్టితో రోడ్డు పనులు



చెన్నారావుపేట : మండల కేంద్రంలో చేపట్టిన రోడ్డు వెడల్పు కార్యక్రమాలలో భాగంగా మట్టి పోశారు. కాగా, వర్షాలతో బురద కావడంతో లారీలు, బస్సులు కూరుకుపోతున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మట్టి పోసిన తర్వాత కూడా రోడ్డు కుంగిపోయే పరిస్థితులు ఉంటాయని, ముందు నుంచే నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి



చెన్నారావుపేట : విద్యుదాఘాతంతో ఓ గేదె మృతి చెందగా మరో గేదెకు తీవ్రగాయాలైన ఘటన మండలంలోని రాజీవ్‌నగర్ కాలనీ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఖాదర్‌పేట గ్రామానికి చెందిన ముస్కు రాజు తన గేదెలను మేపడానికి గ్రామ శివారులోకి తీసుకెళ్లాడు. ఇటీవల గాలిదుమారంతో కింద పడిన విద్యుత్ తీగకు ప్రమాదవశాత్తు గేదె కాలికి తగిలి అక్కడిక్కడే మృతి చెందింది. మరో గేదెకు తీవ్రగాయాలు అయ్యాయని బాధితుడు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే తన గేదె మృతి చెందిందని, గేదె విలువ సుమారుగా రూ. 90 వేల వరకు ఉంటుందని బాధితుడు పేర్కొన్నారు.పరిహారం అందించి ఆదుకోవాలని కోరాడు. ఘటన స్థలానికి విద్యుత్ అధికారులు చేరుకుని గేదెకు పోస్టుమార్టం నిర్వహించారు.

గుప్పుమంటున్న గుడుంబా

- మత్తులో ఎక్సైజ్ శాఖ
- పట్టించుకోని పోలీస్‌శాఖ
- ఛిద్రమవుతున్న పేదల బతుకులు



చలపర్తిలో ఓ ఇంట్లో తనిఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

దుగ్గొండి : గ్రామాల్లో గుడుంబా గుప్పుమంటోంది. నాడు గుడుంబా రహిత గ్రామాలుగా ప్రకటించాలని సీఎం కేసీఆర్ సూచించడంతో ఎక్సైజ్, పోలీస్‌శాఖ సంయుక్తంగా దాడులు నిర్వహించడంతో గుడుంబా మాయమైంది. మళ్లీ ఏడేళ్ల అనంతరం గుడుంబా గుప్పు మంటుంది. విచ్చలవిడిగా గుడుంబా లభించడంతో మందు బాబులు మత్తులో తూగుతున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గుడుంబా రహితంగా మార్చాలని ఆదేశాలు ఇవ్వడంతో పోలీసులు దృష్టిసారించి గుడుంబాను నిర్మూలించారు. 2015, 2016 సంవత్సరాల్లో గుడుంబా రహిత మండలంగా దుగ్గొండిని తీర్చిదిద్దారు. అప్పటినుంచి గతేడాది వరకు మండలంలో గుడుంబా ఆనవాళ్లే లేవు. నేడు ప్రతి గ్రామంలో 7నుంచి 10గుడుంబా విక్రయకేంద్రాలు వెలిశాయి. 34 గ్రామాల పరిధిలో 200లకు పైగా కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. గుడుంబాకు బానిసలుగా మారిన మందుబాబులు విపరీతంగా మద్యం సేవించి ఒళ్లు మరిచి తూలుతూ రోడ్డు పక్కనే పడిపోతున్నారు. దీంతో అనేక కుటుంబాలలో చిచ్చు రగులుతుంది.

పట్టించుకోని ఎక్సైజ్, పోలీస్‌శాఖ

గ్రామాలలో గుడుంబా ఏరులై పారుతున్నా ఎక్సైజ్ శాఖ, పోలీస్‌శాఖ పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చలపర్తి గ్రామంలో ఓ గుడుంబా కేంద్రంలో ఎక్సైజ్ పోలీసులు 5సార్లు దాడులు చేశారు. ఏ ఒక్కసారి అయినా కేసు నమోదు చేయలేదు. నిందితుడిపై చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఎక్సైజ్ శాఖ మత్తులో జోగుతుండగా పోలీస్‌శాఖ పట్టింపులేకుండా వ్యవహరిస్తోందని ఆరోపణలున్నాయి.

బెల్టుదందాతో గుడుంబా వైపు మొగ్గు

గ్రామాలలో గుడుంబా విక్రయ కేంద్రాలు పెరిగిపోవడానికి బెల్టుషాపుల దందానే కారణమని పలువురు అంటున్నారు. మద్యం దుకాణాదారులు రిటైల్ అమ్మకంలో ఎమ్మార్పీ పాటించాల్సి వస్తుండటంతో బెల్టుషాపులను ప్రోత్సహిస్తున్నారు. బెల్టు షాపులకు క్వాటర్, ఆఫ్, ఫుల్ బాటిల్‌పై రూ. 40, 80, 100ఎక్కువకు విక్రయిస్తున్నారు. గ్రామాలలో బెల్టుషాపు దారులు అదే క్వాటర్‌ను ఎమ్మార్పీ కంటే రూ.50 ఎక్కువకు విక్రయిస్తున్నారు. దీంతో మందు బాబులు అధిక ధరకు భయపడి గుడుంబా వైపునకు మొగ్గు చూపుతున్నారనే వాదనలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసులు, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా కార్యాచరణ రూపొందించిన గుడుంబాను నిర్మూలించడంతో పాటు బెల్టు దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

దాడులు చేపడతాం..

గ్రామాలలో గుడుంబా విక్రయాలు అధికంగా ఉన్నాయని ఇటీవల మహిళల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. గతేడాది పెద్ద ఎత్తున కేసులు నమోదు చేశాం. ఈ సారి గ్రామాల వారిగా ఎంత మంది అమ్ముతున్నారనే విషయాలపై నిఘా పెట్టాం. ప్రత్యేక కార్యాచరణ ద్వారా గుడుంబా విక్రయ కేంద్రాలు, తయారీ కేంద్రాలపై దాడులు చేపట్టి గుడుంబాను సమూలంగా నిర్మూలిస్తాం.

- ఎస్సై నవీన్‌కుమార్, దుగ్గొండి

గుడుంబా రహితంగా తీర్చిదిద్దాలి



గ్రామాల్లో గుడుంబా కేంద్రాలు వాడవాడలా వెలిశాయి. తెల్లవారుజామునుంచి రాత్రి పొద్దుపోయే వరకు గుడుంబా సెంటర్లు కిక్కిరిసి పోతున్నాయి. మందు బాబులు రోడ్డుపైనే చిందులేస్తున్నారు. ఇంటికి వెళ్లి భార్యలను చితకబాదుతున్నారు. నిరుపేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ప్రత్యేక కార్యక్రమం ద్వారా గుడుంబాను నిర్మూలించాలి. లేని పక్షంలో మహిళల ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధం అవుతాం..

- తాళ్లపెల్లి సాంబలక్ష్మి, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు

ఘనంగా ఆరాధనోత్సవాలు



గీసుకొండ: వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవంలో పాల్గొన్న భక్తులు



వర్ధన్నపేట: రథాన్ని ప్రారంభిస్తున్న అరూరి రమేష్

వర్ధన్నపేట : శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు వర్ధన్నపేట పట్టణంలో, ఇల్లంద గ్రామంలో ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ మేరకు ఎమ్మెల్యే అరూరి రమేశ్ నూతన రథానికి పూజ చేశారు. అనంతరం పట్టణంలో స్వామివారి ఉత్సవ విగ్రహంతో ఊరేగించారు. ఆలయంలో గణపతిపూజ, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం బ్రహ్మంగారు గోవిందమ్మ వారి కల్యాణం నిర్వహించి, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి, రామగిరి పుల్లాచారి, నరసింహచారి, వేణుగోపాల్, మండల అధ్యక్షుడు మంచోజు సత్యనారాయణ, కురిమిళ్ల రమేష్‌చారి, రాగి విశ్వరూపాచారి, మంచోజు శివానందం, శ్రీపాది నాగరాజు, రామగిరి పూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండలో..

గీసుకొండ : మండల కేంద్రంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఆరాధన మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. అనంతరం మహాఅన్నదానం నిర్వహించారు. స్టేట్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ దంపతులు, సర్పంచ్ దౌడు బాబు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలు

ఐనవోలు : మండలంలోని కక్కిరాలపల్లి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సోమవారం నుంచి శనివారం వరకు అధ్యయనోత్సవం, పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకుడు పరాశరం జయకృష్ణమాచార్యులు తెలిపారు. మే 1న సాయంత్రం అధ్యయన ఉత్సవ ఆరంభం, తోలక్కం, 2న ఉదయం ప్రబంధ సేవాకాలం, సాయంత్రం నమ్మాళ్వార్ పరమపదోత్సవం, 3న ఉదయం శాత్తుమరైతో అధ్యయనోత్సవం పూర్తవుతుందన్నారు. 3వ తేదీ సాయంత్రం ద్వారతోరణం, విష్వక్సేన ఆరాధన, స్వస్తి పుణ్యాహ వాచనం, రక్షాబంధనం, మృత్సంజగ్రహణం, అంకురార్పణతో బ్రహ్మోత్సవ ఆరంభం, 4వ తేదీ ఉదయం కళాశారాధన, అగ్ని ప్రతిష్ఠ, ధ్వజా రోహణం, గరుడ ముద్దలు వేయుట, సాయంత్రం నృసింహ జయంతిని పురస్కరించుకుని ఉత్సవ మూర్తికి అభిషేకం, నిత్య హోమం, బలిహరణం, దేవతాహ్వానం, అర్చన, 5వ తేదీ ఉదయం శ్రీలక్ష్మీనరసింహ స్వామి జన్మ నక్షత్రం (స్వాతి) సందర్భంగా ధ్రువమూర్తులకు(మూలవరులకు) అభిషేకం, నిత్యహోమం, సాయంత్రం శ్రీలక్ష్మీనరసింహ స్వామి, శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి, శ్రీ గోదాకృష్ణులు, శ్రీ సీతారామచంద్ర స్వామిలకు కల్యాణం, రాత్రి పురవీధుల్లో ఊరేగింపు, 6న ఉదయం మహాపూర్ణాహుతి, చక్ర స్నానం, సాయంత్రం ద్వాదశారాధనలు, శ్రీపుష్పయాగం, ధ్వజపట ఉద్వాసన, పవళింపు సేవ, పుష్పోత్సవం, ఏకాంత సేవ, తీర్థ ప్రసాద గోష్ఠితో బ్రహ్మోత్సవాలు పూర్తవుతాయని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

మహిళా కమిటీ ఎన్నిక



ఎన్నికైన మహిళా కమిటీ సభ్యులు

చెన్నారావుపేట : ఎమ్మార్పీఎస్ టీఎస్ మహిళా కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న నమిండ్ల చిన్న స్వామి, మండల అధ్యక్షుడు ఆకులపల్లి ఉప్పలయ్య తెలిపారు. మండల అధ్యక్షురాలిగా మాదాసి లత, ప్రధాన కార్యదర్శిగా పైస రజిత, ఉపాధ్యక్షులుగా టేకుల రజితలను ఎన్నుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఆరేపల్లి బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శోభన్, ఐలయ్య, ఇస్మాయేల్, రవి, విరేశం, అనిల్, బాబు తదితరులు ఉన్నారు.

విరాళాల సేకరణ



విరాళాలు సేకరిస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో రామాలయం, శివాలయం నిర్మాణానికి ఆదివారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో విరాళాల సేకరణ చేపట్టారు. పలువురు దాతల వద్దకు వెళ్లి సుమారు రూ.60,116లను సేకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెన్ను పూర్ణచందర్, మోహన్‌రావు, మాదయ్య, రాజు, కుమార్ పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి విరాళాలు..

సంగెం : మండలంలోని ఎల్గూర్‌రంగంపేటలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి దాతల విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం ఓర్సు రాజ్‌కుమార్ రూ.20,116లు, వల్లెపు సులోచన కట్టయ్యలు రూ.20వేలు, చెన్నారావుపేట నివాసి ఎస్సై నాంపల్లి శ్రీలత, దేవేందర్ దంపతులు రూ.10.116లు, మహేందర్, చంద్రమౌళి, సారంగంలు ఒక్కొక్కరు రూ.1,000 చొప్పున విరాళాలు అందజేశారు. సర్పంచ్ పోతుల ప్రభాకర్, నాయకులు జనగాం శ్రీనివాస్, రమేష్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పార్టీ కార్యాలయాన్ని సందర్శించి కార్యకర్తలకు పలు సూచనలు ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలు అభినందనీయం



సంగెం: వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

నర్సంపేట : నర్సంపేటలోని పవన్ నర్సింగ్‌హోమ్‌లో మే డేను పురస్కరించుకొని ప్రముఖ వైద్యుడు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఈఎస్‌ఐ కార్మికులకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోనె యువరాజు, కొల్లూరి లక్ష్మీనారాయణ, మాదాసి నర్సింగరావు, నాయకులు గడ్డం సమ్మయ్య, బొచ్చు భాస్కర్, అల్వాల రాజు, గజ్జల మహేందర్, యాకమ్మ, ఇసంపల్లి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంగెంలో..

సంగెం : నగరంలోని వైద్యులు గ్రామాల్లో ఉచిత వైద్యసేవలు అందించడం అభినందనీయమని సర్పంచ్ కక్కెర్ల కుమారస్వామి అన్నారు. ఆదివారం మండలంలోని పల్లారుగూడలో వరంగల్ కాశీబుగ్గ చైతన్య శ్రీ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని వృద్ధులు నగరంలో వైద్య సేవలకు వెళ్లడం కుదరదని ఇలాంటి శిబిరాలు వారికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కమల్‌చంద్ నాయక్, శోభారాణి, సౌజన్య, ఉప సర్పంచ్ రఘు, సదానందం, నాయకులు కోటేశం, ప్రశాంత్, శారద, రవి, నర్సయ్య పాల్గొన్నారు.

‘మన్‌కీ బాత్’ వీక్షించిన బీజేపీ నాయకులు



మన్‌కీ బాత్ వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

నర్సంపేట : ప్రధాని నరేంద్రమోదీ మనసులో మాట ‘మన్‌కీ బాత్’ 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని ఆదివారం బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ మాట్లాడుతూ.. మోదీ చేపట్టిన మన్‌కీ బాత్ అద్భుతమని, దేశవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమం అన్నారు. ప్రతీ బూత్ అధ్యక్షుడు, శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌ల ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని బూత్‌లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రధాన మంత్రి స్వరం, ఆలోచనలను సామాన్య ప్రజలకు అందించడమే లక్ష్యం

నర్సంపేట రూరల్ : ‘మన్‌కీ బాత్’తో ప్రధాన మంత్రి స్వరం, ఆలోచనలను సామాన్య ప్రజలకు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని బీజేపీ డివిజన్ కోఆర్డినేటర్ మండ కార్తీక్‌గౌడ్, బూత్ అధ్యక్షుడు కొమ్మకుమార్ అన్నారు. నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం గ్రామంలో మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్తులు వీక్షించే విధంగా ఆదివారం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పెండాల విజయ్, కమిటీ సభ్యులు వేమునూరి మల్లయ్య చారి, అర్శనపల్లి రాంచందర్ రావు, అన్నబోయిన సాంబయ్య, వాసూరి మల్లేశం, గ్రామస్తులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గవిచర్లలో..

సంగెం : నరేంద్ర మోదీ మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్‌ను మండలంలోని గవిచర్లలో పార్టీ శ్రేణులు తిలకించారు. ముఖ్యఅతిథిగా కేంద్ర జలవనరుల సలహాదారు వదిరే శ్రీరామ్, బీజేపీ పరకాల ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, రంగరాజు కృష్ణ, పోశాల కిశోర్, వేలూరి నరేందర్, అచ్చ రాజు, నర్సింహచారి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఎమ్మెల్యేల చిట్టా వెల్లడించాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

సంగెం : దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడ్డ రాష్ట్రంలోని ఎమ్మెల్యేల చిట్టా తక్షణమే వెల్లడించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జ్‌లు కందికట్ల విజయ్, చాతాళ్ల రమేష్, బిర్రు గోపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకంలో రూ.2, 3లక్షలు తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టా తన దగ్గర ఉందని మీడియా ద్వారా తెలిపారని అన్నారు. వెంటనే వారి వివరాలను బహిరంగపరిచి వారి వద్ద నుంచి తీసుకున్న డబ్బులు తిరిగి బాధితులకు ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెట్టుపల్లి బాలు, రాజు, ప్రకాష్, గుండేటి మొగిళి, స్వామి, కొమురయ్య, కిరణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

వరంగల్(పర్వతగిరి) : మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన నాలం సాయిలుగౌడ్ ఇటీవల ఉరేసుకొని మృతి చెందాడు. ఈ మేరకు గౌడ సంఘం నాయకులు బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం, 50కేజీల బియ్యాన్ని అందజేశారు.

హామీలు అమలు చేసే వరకూ పోరాటం



ఖానాపురం: సమ్మెలో నిరసన వ్యక్తం చేస్తున్న జేపీఎస్‌లు

ఖానాపురం : జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేసే వరకు పోరాటం చేస్తామని జేపీఎస్‌లు పోశాల యుగేందర్, వరుణ్, దేవేందర్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా ఫ్లెక్సీలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శాంతియుతంగా సమ్మె చేపట్టమన్నారు. కార్యక్రమంలో అబేద, ఉషా, సోని, హుస్సేన్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జేపీఎస్‌ల సమ్మె

రాయపర్తి : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ చేస్తున్న సమ్మె ఆదివారం సైతం కొనసాగింది. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు ఒడ్డెపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి శివ మాట్లాడారు. నోటిఫికేషన్‌లో ఇచ్చిన విధంగా గ్రేడ్–4 పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి నాలుగేళ్ల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని కోరారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జూనియర్ కార్యదర్శుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని నినాదాలు చేశారు. అలాగే బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అజిత్‌రెడ్డి, అజ్మీరా వెంకటేష్, జన్ను అనిల్, వీరేందర్, దేవేందర్, రాజశేఖర్, అంబేడ్కర్, పూర్ణచందర్, రాజశేఖర్, రోజా, ఆస్మా, రాకేష్, సంతోష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్ మేళా



దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేస్తున్న స్థానిక కౌన్సిలర్, ఆర్టీసీ అధికారులు

నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని 1వ వార్డులో దివ్యాంగులకు బస్‌పాస్ మేళాను ఆదివారం నిర్వహించారు. ఈ మేళాలో 18మంది దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దేవోజు తిరుమలసదానందం మాట్లాడుతూ.. దివ్యాంగుల కోసం నిర్వహించే బస్‌పాస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ సీఆర్‌సీ రవీందర్, కో ఆర్డినేటర్ మాధవ్, జాటోత్ పద్మ పాల్గొన్నారు.

మున్నూరుకాపు వార్డు కమిటీల ఎన్నిక



వార్డు కమిటీల నివేదికను అందజేస్తున్న బాధ్యులు

నర్సంపేట : నర్సంపేట పట్టణ మున్నూరు కాపు కుటుంబ సర్వే, 24వార్డుల కమిటీలు పూర్తి చేసినట్లు పట్టణ కో ఆర్డినేటర్ నూకల కృష్ణమూర్తి తెలిపారు. పట్టణ 24వార్డుల అధ్యక్ష, కార్యదర్శుల పరిచయ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. అనంతరం మున్నూరు కాపు ఇంటింటి సర్వే రిపోర్టు, 24వార్డుల కమిటీల రిపోర్టును జిల్లా అధ్యక్షుడు దామెరశెట్టి ఉత్తరయ్య, నియోజకవర్గ కో ఆర్డినేటర్ నాగిశెట్టి ప్రసాద్‌కు అందజేసినట్లు కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి నాడెం శాంతికుమార్, మండల అధ్యక్షుడు నాడెం సాంబయ్య, పట్టణ అధ్యక్షుడు వెర్పుల సాంబయ్య, పట్టణ కోశాధికారి చొద సత్యనారాయణ, కాసర బాధ రవి, గందె చంద్రమౌళి, గుండం శ్రీనివాస్, బండి కొమురయ్య, శీలం రమేష్, తాటికొండ కొమురయ్య, సామ రంజిత్, గుండం రమేష్, తాటికొండ కిరణ్, 24వార్డుల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్‌లో పదో తరగతి వరకు చదువుకున్న 2002–03 విద్యా సంవత్సరం విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, హెచ్‌ఎం కర్ణాకర్‌రెడ్డి, రవీందర్, పూర్వ విద్యార్థులు కార్తీక్, సుమన్, సుకన్య, గౌతమి, స్రవంతి, రాంచందర్, మమత, వంశీ ఉన్నారు.